క్లుప్తంగా

పదహారేళ్లలోపు బాలలకు టీకాలు ఇవ్వాలి



పెర్కిట్(ఆర్మూర్): పుట్టిన ప్రతి చిన్నారి నుంచి 16 సంవత్సరాల లోపు వారికి వ్యాధి నివారణ టీకాలు ఇవ్వాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, సిబ్బందికి సూచించారు. మామిడిపల్లి ఆరోగ్య ఉప కేంద్రంలో బుధవారం మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. వ్యాక్సిన్ చేయించుకోని వారి కోసం మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 12వరకు వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెల్త్ సూపర్‌వైజర్ ఆనవాల, ఆరోగ్య కార్యకర్త జక్కుల మోహన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'హర్‌ఘర్ తిరంగా'ను సద్వినియోగం చేసుకోండి



బోధన్‌టౌన్(బోధన్): ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా తపాలాశాఖ నిర్వహిస్తున్న హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలాశాఖ ఇన్‌స్పెక్టర్ గజ్జల వేణు కోరారు. బోధన్ నియోజక వర్గంలో మొదటి జాతీయ జెండాను ఎమ్మెల్యే షకీల్‌కు బుధవారం ఆయన నివాసంలో అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జెండాలను కేవలం రూ. 25 కొనుగోలు చేయవచ్చన్నారు. అధిక జెండాలు అవసరమయ్యేవారు సమీపంలోని తపాలా కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు.

మొక్కలను వెంటనే నాటించాలి



బాల్కొండ: హరితహారంలో భాగంగా మొక్కలను వెంటనే నాటించి, లక్ష్యాన్ని పూర్తి చేయాలని మెండోరా ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి ఐదు మొక్కలను పంపిణీ చేసి, వెంటనే నాటించాలన్నారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటాలన్నారు. ఎంపీవో సాయిలు, ఏపీఎం పూర్ణచంద్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



కమ్మర్‌పల్లి: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12న డీటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో చేపట్టనున్న 'మహా ధర్నా' కార్యక్రమ వాల్‌పోస్టర్లను సంఘ సభ్యులు బుధవారంఆవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంతన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగం పటిష్టత కోసం పదోన్నతులు బదిలీల ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మండలంలోని బషీరాబాద్, హాసకొత్తూర్, చౌట్‌పల్లి, ఉప్లూర్ తదితర పాఠశాలల్లో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు బాలయ్య, ప్రధాన కార్యదర్శి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

మట్టి పాండ్లను సిద్ధం చేయాలి



బాల్కొండ: చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో మట్టి పాండ్లను వెంటనే సిద్ధం చేయాలని మత్స్యశాఖ అడిషినల్ డైరెక్టర్ శంకర్ రాథోడ్ అన్నారు. పోచంపాడ్‌లో బుధవారం చేప పిల్లల కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. చేపపిల్లల ఉత్పత్తి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో మట్టి పాండ్లను ఇప్పటి వరకు సిద్ధం చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు చేప పిల్లల కేంద్రంలో 2.5 కోట్ల స్పాన్ ఉత్పత్తి అయిందన్నారు. స్పాన్‌ను సిమెంట్ కుండీల్లో వేసినట్లు సిబ్బంది తెలిపారు. మత్స్యశాఖ ఏడీ రాజనర్సయ్య, డోలిసింగ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

పెర్కిట్/నందిపేట్/మాక్లూర్/ఎడపల్లి/బాల్కొండ/కమ్మర్‌పల్లి: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాలు, తండాల్లో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీ నాయక పోడ్ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్, నాయకపోడు హక్కుల పోరాట యోధుడు కొమురం భీం చిత్రపటాలకు ఆదివాసి సంఘాల సభ్యులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అలాగే పలు గ్రామాల్లో ఆదివాసీల జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చేపూర్ సర్పంచ్ సాయన్న, ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ పొద్దుటూరు సత్యనారాయణ, రవి, వీడీసీ అధ్యక్షుడు రెక్కల గంగాధర్, ఎంపీపీ వాకిడి సంతోష్‌రెడ్డి, నందిపేట్ సర్పంచ్ వాణి తిరుపతి, ఉప సర్పంచ్ కొత్తూరు భరత్, ఆయా మండలాల తదివాసి నాయకపోడు సేవ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



హసాకొత్తూర్‌లో కొమురం భీమ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆదివాసీ నాయకపోడు సంఘ సభ్యులు



ముప్కాల్ మండల కేంద్రంలో..



చేపూర్ గ్రామంలో..



నందిపేటలో..



నవీపేటలో ..



అడవి మామిడిపల్లిలో..

రోడ్ల పనులు చేపట్టే వరకు దీక్షలు చేస్తాం

రెంజల్(బోధన్): మండలంలో బందల్ల రోడ్డుతో పాటు శివాలయం రోడ్డు, మాసపురం రోడ్డు, గంగమ్మతల్లి రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించి, పనులను ప్రారంభించే వరకు రిలే దీక్షలు నిర్వహిస్తామని ప్రతినిధులు చుక్కరాజుగౌడ్, బుజ్జి(హన్మాండ్లు), శ్రీనివాస్, ఒడ్డెన్న, పోశెట్టిలు అన్నారు. రెంజల్‌లో స్థానిక రైతులు చేపట్టిన రిలే నిరాహర దీక్షలు బుధవారం 43వ రోజు కొనసాగాయి. పార్టీలకు అతీతంగా జరుగుతున్న ఆందోళనకు పాలకులు స్పందించి వెంటనే పరిష్కారం చూపాలని వారు పేర్కొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి..

రెంజల్ రైతు సంఘం అధ్వర్యంలో ఈ నెల 11న గ్రామంలో రైతుల రిలే దీక్షలకు మద్దతుగా మహాధర్నా కార్యక్రమానికి స్థానిక రైతులు పిలుపునిచ్చారు. మహాధర్నా కార్యక్రమ కరపత్రాలను ఇంటింటికి తిరుగుతూ స్థానికులను చైతన్యం చేస్తున్నారు. గ్రామస్తులు ఐక్యతను చాటుకునేందుకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగించుకుని సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.



రెంజల్‌లో రిలే దీక్షలు నిర్వహిస్తున్న రైతులు

గొర్రెలకు వ్యాధి నివారణ టీకాలు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో బుధవారం పశు వైద్యసిబ్బంది గొర్రెలకు నీలి నాలుక వ్యాధి రాకుండా వ్యాధి నివారణ టీకాలు వేశారు. గురువారం ఉదయం అంకాపూర్ గ్రామంలో గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేస్తామన్నారు. పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు వైద్య సిబ్బంది రాజేశ్వర్, శ్రీనివాస్ గౌడ్, రాధ, దివ్య ,నాగార్జున , రైతులు పాల్గొన్నారు.



గొర్రెలకు టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

దొరల పాలనకు ముగింపు పలకాలి



దుర్గానగర్ కింది తండాలో మాట్లాడుతున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్

మాక్లూర్: తెలంగాణ ప్రజలను మాయ మాటలతో మోసం చేస్తూ ఆస్తులు కూడబెట్టుకుంటున్న కేసీఆర్ దొరల పాలనకు ముగింపు పలకాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మండలంలోని దుర్గానగర్ కింది తండాలో బుధవారం రాత్రి ఆయన పల్లె నిద్రకు వచ్చారు. అంతకుముందు తండాలో ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పార్టీ శ్రేణుతో కలిసి తండాలో నిద్రించారు. నాయకులు దేగ పోశెట్టి, గంగాధర్‌గౌడ్, రాజేశ్వర్, రవిప్రకాష్ ఉన్నారు.

సంక్షిప్తం

గోదాం ప్రారంభం

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం దేగాం గ్రామంలో 500 మెట్రిక్ టన్నుల వ్యవసాయ గోదాంను బుధవారం సొసైటీ చైర్మన్ క్లెం భోజారెడ్డి ప్రారంభించారు. వైస్ చైర్మన్ రాజేశ్వర్, సర్పంచ్ గడ్డం సరోజ గంగారెడ్డి, ఎంపీటీసీ అనూష, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్లకు సన్మానం

రుద్రూర్: బదిలీపై వెళుతున్న రుద్రూర్ తహసీల్దార్ ముజీబ్‌ను, నూతన తహసీల్దార్ వెంకటేశంను బుధవారం తహసీల్ కార్యాలయ సిబ్బంది సన్మానించారు. సర్వేయర్ మల్లిఖార్జునప్పా, సిబ్బంది పాల్గొన్నారు.

నిధులు ఇవ్వండి

బోధన్: రెంజల్ మండలంలోని నీలాక్యాంప్ చర్చి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని చర్చి కమిటీ సభ్యులు బుధవారం బోధన్‌లో ఎమ్మెల్యే షకీల్‌ను కోరారు. ఈమేరకు వారు వినతి పత్రం అందజేశారు. స్థలం ఉన్న పేదలు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే షకీల్ సూచించారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ రాం మందిర్, బాలికల పాఠశాలలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. లయన్స్ అధ్యక్షుడు మోహన్‌దాస్ రాంమందిర్, బాలికల పాఠశాలలో విద్యార్థులకు వాలీబాల్స్, రింగ్స్ అందజేశారు. కార్యదర్శి పృథ్వీరాజ్, ప్రోగ్రాం చైర్మన్ కొంగి మనోహర్, సుధీర్‌బాబు పాల్గొన్నారు.

హాస్టల్లో అసౌకర్యాలు కల్పించాలి

వర్ని(చందూర్): మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో అసౌకర్యాలు, ఉద్యోగుల పనితీరుపై జెడ్పీటీసీ అంబర్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన హాస్టల్‌ను సందర్శించి, విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు.

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

మోర్తాడ్: ఏర్గట్ల మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్ పార్టీ జెండా ఆవిష్కరించారు. నాయకులు రఫి, రిత్విక్, సంజీవ్, బడిగిరి శ్రీనివాస్, రొక్కిడి సంజీవ్, చిన్నయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మాక్లూర్: మండలంలోని గుంజ్లిలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం సర్పంచ్ గుండారం శేఖర్ అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు రంజిత్, శివరామకృష్ణ, ఆడెంధర్, అంజయ్య, మారుతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు.

ఆర్మూర్ బస్టాండ్‌లో ఒకరి మృతి

ఆర్మూర్ టౌన్: పట్టణంలోని కొత్త బస్టాండ్ అవరణలో బుధవారం వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన మైసా ముత్తెన్న(42) అనే వ్యక్తి మృతి చెందాడు. గతకొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయి, ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఆర్మూర్ బస్టాండ్ ప్రాంతంలోనే తిరుగుతూ ఉండేవాడు. సరైన ఆహారం తినకపోవడంతో చనిపోయాడని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. భార్య రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చిన్నారులకు తల్లిపాలే శ్రేష్టం



పెర్కిట్(ఆర్మూర్): పుట్టిన చిన్నారులకు తల్లిపాలే శ్రేష్టమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సమత అన్నారు. ఆలూరు మండలంలోని మచ్చర్ల అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సర్పంచ్ గంజి నర్సయ్య, అంగన్‌వాడీ టీచర్ గట్టడి పద్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల సర్వే



వర్ని: చందూర్ మండల కేంద్రంలో నిరుపేదల కోసం కేటాయించిన ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడానికి బుధవారం ఆధికారులు సర్వే నిర్వహించారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న స్థలాన్ని అర్హులైన పేదలకు అందజేసేందుకు వారు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యదర్శి సాయిలు, విండో చైర్మన్ అశోక్, ఉప సర్పంచ్ శేఖర్, రాంరెడ్డి ఉన్నారు.

'గృహలక్ష్మి'కి అదనపు కౌంటర్లు

రెంజల్(బోధన్): గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకునే లబ్ధిదారుల కోసం మండలకేంద్రంలో అదనంగా నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ రాంచందర్ తెలిపారు. మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న వెంటనే లబ్ధిదారులకు కావాల్సిన ధృవపత్రాలను అందిస్తామన్నారు. ఆయా గ్రామాల నాయకులు లబ్ధిదారులకు సమాచారం అందించాలని సూచించారు. బుధవారం ఒక్కరోజే లబ్ధిదారుల నుంచి 300 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు.

దరఖాస్తుల వెల్లువ

కమ్మర్‌పల్లి: సొంత స్థలాలు కలిగిన పేదల కోసం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తుల స్వీకరణ బుధవారం ప్రారంభమైంది. కమ్మర్‌పల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి తొలిరోజు దరఖాస్తులు వెల్లువల వచ్చాయి. 83 దరఖాస్తులు రాగా, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి రశీదులను అందజేశారు.

జీపీ కార్మికుల సమ్మె విరమణ

మోర్తాడ్/రుద్రూర్: రుద్రూర్, కోటగిరి, మోర్తాడ్ మండల కేంద్రాల్లో గత 34రోజులుగా జీపీ కార్మికులు చేస్తున్న సమ్మెను బుధవారం విరమించారు. అనంతరం కోటగిరిలో ఎంపీడీవో మనోహర్‌రెడ్డికి, రుద్రూర్‌లో ఎంపీవో సాయిలుకు విధుల్లో చేరుతున్నట్టు వినతిపత్రం అందజేశారు.

నాయకుల ముందస్తు అరెస్టు

రుద్రూర్‌ర్మూర్‌టౌన్/ఎడపల్లి/నవీపేట/బోధన్‌టౌన్/వర్ని/రెంజల్/నందిపేట్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా పోలీసులు వారిని ముందస్తు అదుపులోకి తీసు కున్నారు. అనంతరం మధ్యాహ్నం వరకు పోలీస్‌స్టేషన్‌లలో ఉంచి సొంత పూచికత్తుపై విడుదల చేశారు.



బోధన్ పోలీస్ స్టేషన్‌లో కార్మిక సంఘాల నేతలు



ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో

స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం





ఆలూర్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు రాములును సన్మానిస్తున్న బీజేపీ నాయకులు.. ఆర్మూర్‌లో..

పెర్కిట్(ఆర్మూర్)/మాక్లూర్/ఆర్మూర్‌టౌన్: 'ఆజాదికా అమృత్ మహోత్సవ్' ముగింపులో భాగంగా బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన 'మేరీ మాటీ - మేరా దేశ్' కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. ఆలూర్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు ముస్కు రాములును బీజేపీ మండల అధ్యక్షుడు కొత్తూర్ గంగాధర్ సన్మానించారు. అలాగే ఆర్మూర్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ కర్జ విఠల్ గౌడ్ భార్య కర్జ లక్ష్మీబాయి విఠల్‌గౌడ్‌ను బీజేపీ రాష్ట్ర నాయకుడు లోకభూపతిరెడ్డి సత్కరించారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, ఆర్మూర్ సర్వ సమాజ్ అధ్యక్షుడు ఆకుల రాజు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు, కలిగోట ప్రశాంత్, నాయకులు మహేష్, హరీష్, మల్లయ్య, గిరీష్, శ్రీనివాస్, మదు, సుభాష్, మనీష్, రాకేష్, రామకృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట మండలంలో..

నవీపేట: మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పురాతన రాజ రాజేశ్వరాలయం ప్రాంగణంలో మట్టిని తీసి కలశంలో నింపారు. అనంతరం పూజలు చేశారు. ఈ మట్టిని ఢిల్లీలో నిర్మించదలచిన అమరవీరులు, పోలీస్ జవాన్ల స్థూపం నిర్మాణానికి తరలిస్తామని నాయకులు పేర్కొన్నారు. నాయకులు మోహన్‌రెడ్డి, శ్రీధర్, గోపి, పిల్లి శ్రీకాంత్, లక్ష్మన్, సర్పంచ్ ద్యాగసరిన్ పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

బాల్కొండ: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని చిట్టాపూర్ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాలల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. పౌష్టికాహారంలో భాగంగా ప్రతిరోజు రాగి జావాను అందించాలని సిబ్బంకి సూచించారు. ఎంఈవో రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్మూర్ మండలంలో..

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో దుర్గా ప్రసాద్ సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి నైపుణ్యాలను పరిశీలించారు.



బాల్కొండలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

ఎన్డీఎస్ఎల్‌కు పూర్వ వైభవం తేవాలి

బోధన్: ఎన్డీఎస్ఎల్(నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్)ను ప్రభుత్వ పరం చేసి పూర్వవైభవం తెవాలని, మూతపడిన ఫ్యాక్టరీని తెరిపిస్తానని సీఎం సీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని షుగర్‌ఫ్యాక్టరీ వద్ద ఫ్యాక్టరీ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 5వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని తాహెర్‌బిన్, పట్టణఅధ్యక్షుడు పాషామోహినోద్దీన్, ప్రధాన కార్యదర్శివిష్ణువర్ధన్‌రెడ్డి, శివసేన పట్టణ అధ్యక్షుడు గౌతం గౌడ్, నాయకులు, కార్యకర్తలు సందర్శించి, కార్మికుల దీక్షలకు మద్దతు తెలిపారు. తాహెర్ మాట్లాడుతూ.. ఫ్యాక్టరీ లేఆఫ్ కాలం నాటి నుంచి కార్మికులకు నెలసరి వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నాయన్నారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాటానికి అండగా నిలుస్తామని తెలిపారు.



బోధన్‌లో కార్మికుల దీక్షకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రతి గ్రామంలో వెయ్యి మొక్కలు నాటాలి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

బోధన్ రూరల్ (బోధన్): ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఈనెల 15లోపు ప్రతి గ్రామంలో వెయ్యి మొక్కలు నాటాలని డీఆర్డీఏ పీడీ చందర్ అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఆయన పంచాయతి కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆజాదీ కా అమృత్ మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎంపీడీవో పర్బన్న, ఎంపీఓ మధుకర్, ఇన్‌చార్జి ఏపీవో అల్తాఫ్ పాల్గొన్నారు.

ఎడపల్లి: మండలంలోని ఠాణాకలన్ గ్రామ శివారులోగల హరితహారం క్షేత్రాన్ని బుధవారం డీఆర్డీ ఏపీడీ సందర్శించి, మొక్కలను పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు.

ఆర్మూర్‌లో కాంగ్రెస్‌దే విజయం



ఆర్మూర్‌టౌన్: రానున్న ఎన్నికల్లో ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌దే విజయమని, కాంగ్రెస్ జెండానే ఎగురుతుందని టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి మార చంద్రమోహన్ అన్నారు. పట్టణంలో బుధవారం యువజన కాంగ్రెస్ 63వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆయన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టును ఖండిస్తూ కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారన్నారు. నాయకులు సాయిబాబాగౌడ్, కాలగడ్డ శ్రీకాంత్, సయ్యద్ ఆవేజ్, రాజు నాయక్, భావేష్, రాజు, విజయ్, దినేష్ అస్లాం, ప్రేమ్, దయాకర్ పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 -	బ్రో(తెలుగు)-10.40 4.15 9.50 మెగ్-2(తెలుగు) 3డీ-1.35 7.10
స్క్రీన్-2 -	జైలర్(తెలుగు)-12.15 3.40 7.05 10.30
స్క్రీన్-3 -	జైలర్(తెలుగు)-11.15 2.40 6.05 9.30
స్క్రీన్-4 -	బేబి(తెలుగు)-12.05 3.35 10.00 - బ్రో(తెలుగు)-7.05